



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 10 జులై 2025 - పేజీలు 8




# పల్నాడులో అక్రమ మైనింగ్

## రాజకీయ నాయకులు కనుసన్నల్లో అక్రమ మైనింగ్

- నెలకు కోట్లలో ఆదాయం
- వందల్లో ఫిర్యాదులు
- అరికడతాము అన్న జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు


పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని మైనింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో అక్రమ మైనింగ్‌పై ఫిర్యాదులు పెరిగిపోతున్నాయని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అక్రమ మైనింగ్ వెనక ఎమ్మెల్యేల హస్తం ఉందని ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ప్రతినిధుల కబంధ హస్తాల్లో జరుగుతున్న కోట్ల రూపాయల వ్యాపారాన్ని అడ్డుకట్ట వేసే విధంగా మైనింగ్ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే. ...

.. 3లో

## పని భారమా? రాజకీయకోణమా?

### తెనాలి మున్సిపాలిటీకి వచ్చేందుకు అధికారులు హడల్

### పురపాలన గాడిలో పడేదెప్పుడు?



**తెనాలి, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా పురపాలనలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తెనాలి పురపాలక సంఘం నేడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శతాబ్ద కాలం చరిత్రలో కల్గిన తెనాలి పురపాలక సంఘంలో పనిచేసేందుకు అధికారుల మధ్య పోటీ నెలకొనేది. అనేక సిపార్సులు చేయించుకుని మరీ తెనాలికి వచ్చేందుకు అధికారులు ఆసక్తి చూపేవారు. నేడు తెనాలి రావడానికి అధికారులు హడలెత్తుతున్నారు. రాజకీయ ప్రభావమా, లేక ఇతర కారణాల అన్నది ఎవరికి అంతు పట్టని సందేహం. కూటమి నాయకుల మధ్య జరుగుచున్న ప్రచ్ఛన్న యుద్ధమా అన్నది మరో కోణం. గత ఏడాది ఇంజనీరింగ్ విభాగంలో ఏఈ గా ఇక్కడకు బదిలీ అయిన ఉద్యోగి తెనాలిలో జాయిన్ అవ్వకుండా వెనుతిరిగి పోవడం, ఆ సమయంలోనే ఏఈ గా తెనాలి బదిలీపై వచ్చిన మరో

మిగతా 3లో

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ భేటీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని బీజేపీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా శాలువా కప్పి, జ్ఞాపిక అందించి మాధవ్ కి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.. కూటమి స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. వర్తమాన రాజకీయ అంశాలపైనా, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంపైనా వారివురూ చర్చించుకున్నారు.



## ప్రజలు మెచ్చిన నాయకుడు నసీర్



- వార్డుల్లో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
- ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రోగ్రెస్ అడిగిన ఎమ్మెల్యే
- నూరుశాతం సంతృప్తిగా ఉన్నామని చెప్పిన ప్రజలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల ముంగిటకు వచ్చిన తమ నాయకుడు ఎమ్మెల్యే నసీర్ కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఏడాది కాలంలో తమ ఇంటికే సంక్షేమాన్ని తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ ను మనసారా ఆశీర్వదిస్తున్నారు. సుపరిపాలన -మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని

మిగతా 3లో

## శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు

**గుంటూరు ఈస్ట్ క్రైం, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తపేట సిఐ వీరయ్య చౌదరి నేతృత్వంలో స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో దాతల సహకారంతో సుమారు 100కు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నేరాలకు పాల్పడే నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు సమస్యాత్మక ప్రాంతాలలో ఈ నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా అసాంఘిక చర్యలకు ఉపక్రామిస్తున్నారనే సమాచారం మేరకు రామిరెడ్డితోట ప్రకాష్ నగర్ కు చెందిన సుమారు 30 మంది మహిళలపై ముందస్తు చర్యగా ఏమ్మార్వో ఎదుట హాజరు పరచి బైండోవర్ చేశారు. భవిష్యత్ లో ఇంకెప్పుడూ అసాంఘిక చర్యలకు పాల్పడవద్దని, పద్ధతి మార్చుకొని జీవనం కొనసాగించాలని పోలీసులు హితవు పలికారు.

## సత్తెనపల్లిలో రేషన్ బియ్యం మాయం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని 21వ వార్డులో గల 15 నెంబర్ రేషన్ డిపోలో బియ్యం సరఫరా నిలిచిపోయిందని ఫిర్యాదు రావడంతో రెవెన్యూ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఇతర వార్డులు వారు కూడా బియ్యం తీసుకోవడంతో స్టాక్ అయిపోయిందని నిర్వాహకులు చెప్పినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ బోస్ బాబు తెలిపారు. ప్రజా పంపిణీ రైస్ ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు అందించాల్సి ఉండగా ఎనిమిదో తారీకు నిల్వలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. గతంలో ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అవార్డు ప్రజలు తెలియజేశారు. రేషన్ బియ్యం దొడ్డి దారిన నల్ల బజారుకు తరలిపోయాయేమోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

## అగ్నిప్రమాద బాధితులకు శివశక్తి సాయం అభినందనీయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**బొల్లాపల్లి మేజన్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్న శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం సరికొండ పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దాచి బ్రహ్మయ్య, అనిల్, పాపయ్య బాధిత కుటుంబాలకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చేతుల మీదగా సాయం అందజేశారు. అగ్ని ప్రమాద బాదిత కుటుంబాలకు వంటసామాగ్రి, నిత్యవసర సరుకులు, బియ్యం, దుస్తులు, ఆర్థిక సాయాన్ని అందజేశారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, మేనేజర్ రమేష్, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమ్మె విజయవంతం

▸ **సమ్మెలో పాల్గొన్న పలు కార్మిక కర్షక సంఘాలు**




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని నల్ల చట్టాలను, కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం జరిగిన సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన పెదకాకానిలోని ప్రధాన కూడలి సెంటర్లో కార్మిక సంఘాలు అందరూ సమ్మెలో పాల్గొని బహిరంగ సభ నిర్వహించారు ఈ బహిరంగ సభకు ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె రాజలక్ష్మి అధ్యక్షతన వహించారు మండలంలోని పలు గ్రామాల నుండి అంగన్వాడీలు, పంచాయతీ కార్మికులు, డ్వాక్రా యానిమేటర్లు, ఆటో సంఘాలవారు, రైతు సంఘం నాయకులు, పలు సంఘాల నాయకులు సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 132. 142. 680 అమలు చేయాలని టెండర్లపై హైకోర్టు తీర్పు అమలు చేయాలని. పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని కనీస వేతనం గుర్తింపు కార్డులు సబ్బులు నూనె గ్లౌజులు మాస్కులు వారాంతపు సెలవులు క్యాజువల్ లీవులు పండుగ సెలవలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికుల తొలగింపును ఆపాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే పోస్టల్ ఎల్ఐసి ఓడరేవులు విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సంస్థలు ప్రైవేటు కరణ ఉపసమరించుకోవాలని 10 గంటలు పని చేయాలి అనే నిబంధన తొలగించాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వివో ఏ వీఆర్ఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ వెనిగండ్ల ఉప్పలపాడు గ్రామపంచాయతీలలో గత 10 నెలలుగా సబ్బులు నూనె గుర్తింపు కార్డులు ఇవ్వలేదని వెంటనే సబ్బులు నూనె గుర్తింపు కార్డులు ఇవ్వాలని మోటార్ వాహనాల చట్టం సవరణ జీవో నెంబర్ 21 రద్దు చేయాలని న్యాయ సంహిత 106(1) & 2 సెక్షన్లు రద్దు చేయాల్నారు. పెదకాకాని సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరికి జరిగిన ర్యాలీలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల కోసం నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం లోని సీనియర్ అసిస్టెంట్ కు తమ వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రాజా రమేష్ సిఐటియు మండల అధ్యక్షులు కె.కొండలు ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు యస్.కె సుభాష్ చంద్రబోస్ కె.కీర్తి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.రాజలక్ష్మి ఈ హిందూవాణి పి.అంజనాదేవి,వరకుమారి, వివో ఏ జిల్లా కార్యదర్శి పద్మ ఏడుకొండలు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యాకోబు వెంకటరావు కె.గోపి కౌలు రైతు సంఘం నాయకులు ఎస్ నీలాంబరం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,బి.బాబురావు, ఉల్లంగుల శివయ్య, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నిరులా కళాశాలకు అటానమస్




**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పెదపలకలూరులోని విజ్ఞాన్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ వుమెన్ కు యూజీసీ మరియు జేఎన్టీయూకే అనుమతితో అటానమస్ హోదా మంజూరైంది. ఈ గుర్తింపు విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలు, పరిశోధన మరియు విద్యార్థుల ఎదుగుదలపై కళాశాల తీసుకున్న అంకితభావానికి ఫలితం. అటానమస్ హోదాతో కళాశాల పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపొందించుకోవడం, నవీన విద్యా విధానాలు అమలు చేయడం, పరీక్షలు నిర్వహించడం సులభమవుతుంది. ఈ సందర్భంగా విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డా. లావు రత్తయ్య మాట్లాడుతూ: “మా విద్యాసంస్థకు ఈ ఆటోనమీ ఒక గొప్ప మైలురాయి. ఇది మేం ఏర్పరిచిన విద్యా ప్రమాణాలకు గుర్తింపు.” అని అన్నారు. వైస్ చైర్మన్ లావు కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. “ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మరింత విశ్వసనీయమైన బలాన్ని ఇస్తుంది. పరిశ్రమతో అనుసంధానాన్ని బలోపేతం చేస్తాం.” అన్నారు. ప్రిన్సిపాల్ డా. పాతూరి రాధిక మాట్లాడుతూ: “అటానమస్ హోదాతో మరింత సరికొత్త అవకాశాలు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి.” ఈ విజయాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, పాలకవర్గం మరియు తల్లిదండ్రులతో పంచుకుంటూ, కళాశాల మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు సిద్ధంగా ఉంది అని చెప్పారు.

### పరామర్శలు కూడా పథకాలు..

# ప్రణాళికల ప్రకారం చేయడం జగన్ కే చెల్లింది : ప్రత్తిపాటి



**మేజర్ న్యూస్, చిలకలూరిపేట :** రైతుల పరామర్శ పేరుతో గొప్పగా రక్తికట్టిద్దామన్న జగన్ నాటకం అభాసుపాలైంది. రైతులస్థానంలో కార్యకర్తల్ని ఉంచి బంగారుపాళ్యంలో వైసీపీ చేసిన విన్యాసాలను ప్రజలు ఛీ కొడుతున్నారు. పరామర్శల్ని కూడా పథకాలు... ప్రణాళికల ప్రకారం చేయడం జగన్ కే చెల్లిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం ఒక ప్రకటన చేస్తూ తన హాయాంలో ప్రభుత్వవాటాగా పంటలబీమాకు విడుదల చేయాల్సిన సొమ్ము... చంద్రబాబు ప్రశ్నించేవరకు ఇవ్వని జగన్ నేడు రైతుల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. . రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం అన్నిచర్యలు చేపట్టిందని, రాజధానికి భూములిచ్చిన రైతులపై ప్రతీకారచర్యలకు పాల్పడిన వ్యక్తి.. రైతులసంక్షేమంపై మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. మామిడిలో ఎన్నిరకాలు ఉన్నాయో... ఏ రకం చెట్టుకి ఎన్నికాయలు కాస్తాయో తెలియని వ్యక్తి మామిడి రైతుల్ని పరామర్శించడానికి వెళ్లాడని, కిలోపొగాకు రూ. 36వేలకు కొన్నారని చెప్పినట్టే.. ఇప్పుడు కిలోమామిడి రూ. 3వేలు అన్నా ఆశ్చర్యంలేదు. పంటగురించి.. సాగు గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి పదవీకాంక్షతో రగిలిపోతూ.. మంచిచేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడని మండి పడ్డారు.

2019 ఎన్నికల ప్రచారంలో తాను ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోరైతురాజ్యం వస్తుందని జగన్ ఊదరగొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రతి రైతు కుటుంబానికి పంటసాయంగా రూ. 50వేల ఆర్థిక సాయం చేస్తానన్నాడు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు వడ్డీలేని పంటరుణాలు అన్నాడు. ఉచితంగా బోర్లు వేయిస్తానన్నాడు. వ్యవసాయానికి పగటిపూటే 9గంటల నాణ్యమైన విద్యుత్ ఉచితం అన్నాడు. రైతులు పైసా కట్టకుండా ప్రభుత్వమే మొత్తం పంటలబీమా సొమ్ము చెల్లిస్తుంది అన్నాడు. రూ. 3వేలకోట్లతో ధరలస్థిరీకరణ నిధి, రూ. 4వేలకోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేస్తానన్నాడు. వీటిలో ఏ ఒక్కహామీని ఐదేళ్ల పాలనలో జగన్ అమలుచేయలేదని గుర్తు చేశారు. పైగా చంద్రబాబు అంతకుముందు రైతులకు సబ్సిడీపై అందించిన డ్రిప్.. స్ప్రింక్లర్లు, యాంత్రీకరణ పరికరాలు, టార్పాలిన్లు.. ట్రాక్టర్లు పంపిణీని జగన్ పూర్తిగా పక్కన పెట్టేశాడని, . తన ప్రభుత్వం, పార్టీలోని వారు రైతుల్ని లం...కొడుకలని తూలనాడినా, డ్రామాలాడుతున్నారని దెప్పిపొడిచినా జగన్ రైతులపక్షాన మాట్లాడలేదన్నారు. చంద్రబాబు అసెంబ్లీలో నేలపై కూర్చొని నిరసన తెలిపితే అర్ధరాత్రి అరకొరగా పంటల బీమాసాయం విడుదల చేయించిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి నేడు రైతులకు కష్టం వచ్చింది.. నష్టపోతున్నారని గగ్గోలు పెట్టడం కేవలం రాజకీయడ్రామానేని ఎద్దేవా చేశారు.

సరైన ధరలేదని, రైతులు నష్టపోకూడదనే చంద్రబాబు మిర్చి, పొగాకు, కోకో, మామిడి ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొనేలా చేశారని, . ఇప్పటికే పొగాకు రైతులకు రూ. 270కోట్ల వం-కు చెల్లించారన్నారు. . మామిడికి ప్రభుత్వం తరుపున కిలోకు రూ. 4లు చెల్లిస్తున్నారు. కర్ణాటకలో కిలోకు రూ. 2లు మాత్రమే అక్కడిప్రభుత్వం ఇస్తుంటే అది జగన్ కు.. ఆయన సాక్షిపత్రికకు గొప్పగా కనిపించిందన్నారు. . చంద్రబాబు..కూటమిప్రభుత్వం చేసేది మాత్రం ఎప్పటికీ కనిపించదు. ఎందుకంటే ప్రజల సమస్యలు.. వారి కష్టసుఖాలు జగన్ కు అనవసరం. ఆయనకు కావాల్సింది అధికారమే. ఆ అధికార యావతోనే పర్యటనలు..పరామర్శల పేరుతో రాష్ట్రంలో అలజడి..ఆందోళనలు సృష్టించి తన పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# పల్నాడులో అక్రమ మైనింగ్

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య:** జిల్లాలో గత రెండేళ్లలో అక్రమ మైనింగ్‌పై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మైనింగ్ శాఖ నివేదికల ప్రకారం 2023–2025 మధ్య కాలంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 127 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా కింది ప్రాంతాల నుంచి వచ్చాయి. గురజాల మండలంలో 38 ఫిర్యాదులు (క్వారీలలో అనధికార గనుల తవ్వకం, పర్యావరణ నిబంధనల ఉల్లంఘన).దుర్గి మండలంలో 29 ఫిర్యాదులు (గ్రానైట్, ఇసుక మైనింగ్‌లో అక్రమాలు).మాచర్ల ప్రాంతంలో 24 ఫిర్యాదులు (స్థానికంగా రాజకీయ నాయకుల ప్రమేయం ఆరోపణలు).వినుకొండ ప్రాంతంలో 19 ఫిర్యాదులు (అనధికార రవాణా, అక్రమ గనుల తవ్వకం).ఇతర మండలాలలో 17 ఫిర్యాదులు (పరిమిత సమాచారంతో చిన్న తరహా అక్రమాలు) వచ్చినట్లు తెలిసింది . ఈ గణాంకాలు జిల్లాలో అక్రమ మైనింగ్ సమస్య యొక్క తీవ్రతను సూచిస్తున్నాయి. అయితే ఈ ఫిర్యాదులలో కేవలం 15శాతం మాత్రమే చట్టపరమైన చర్యలకు దారితీశాయని, మిగిలినవి పరిశీలనలో ఉన్నాయని లేదా రాజకీయ ఒత్తిడితో మూసివేయబడ్డాయని స్థానిక యాక్టివిస్టులు ఆరోపిస్తున్నారు.

**అక్రమ మైనింగ్ వెనుక రాజకీయ కోణం**

పల్నాడు జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు కొందరు స్థానిక ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా గ్రానైట్, ఇసుక, క్వార్ట్‌జైట్ వంటి వనరుల గనులు ఉండటంతో, ఈ వ్యాపారం లాభదాయకంగా మారింది. అయితే ఈ లాభాలు కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకుల మధ్య పంచబడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**గురజాల, మాచర్లలో రాజకీయ ప్రమేయం**

స్థానిక ఎమ్మెల్యేలు, వారి బంధువులు లేదా వారి సన్నిహితులు నడిపే కంపెనీలు అనధికార గనుల తవ్వకంలో పాల్గొంటున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. గురజాలలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి సన్నిహితుడు నడిపే కంపెనీ, అనుమతి లేకుండా గ్రానైట్ తవ్వకాలు చేస్తోందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ శాఖ అధికారులు కొందరు రాజకీయ ఒత్తిడితో ఫిర్యాదులను పట్టించుకోవడం లేదని, లేదా తనిఖీలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు దుర్గి మండలంలో గత ఏడాది నమోదైన 10 ఫిర్యాదులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని స్థానికులు తెలిపారు. అక్రమ మైనింగ్ వల్ల వ్యవసాయ భూములు, నీటి వనరులు దెబ్బతిన్నాయి. గురజాలలోని కొన్ని గ్రామాల్లో భూగర్భ జలాలు క్షీణించాయి, రైతులు నష్టపోతున్నారు. ఈ సమస్యను ప్రశ్నించిన యాక్టివిస్టులను బెదిరించిన ఘటనలు కూడా నమోదయ్యాయి.

**ఎవరు లబ్ధిదారులు?**

అక్రమ మైనింగ్ వెనుక ఉన్న వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు చీకటి ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నారని స్పష్టమవుతోంది. గ్రానైట్, ఇసుక వంటి వనరుల ద్వారా సంపాదించే లాభాలు కోట్లలో ఉంటాయి. ఈ లాభాలు స్థానిక ఎమ్మెల్యేలు, వారి సన్నిహితులకు చేరుతున్నాయని, దీనివల్ల అధికారులు కూడా ఒత్తిడికి లోనవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు మాచర్లలో ఒక ఎమ్మెల్యే సన్నిహితుడు నడిపే కంపెనీ, అనధికార గనుల తవ్వకం ద్వారా గత రెండేళ్లలో సుమారు 50 కోట్ల రూపాయల లాభం ఆర్జించినట్టు అంచనాఉంది. ఈ డబ్బు రాజకీయ కార్యకలాపాలకు, ఎన్నికల ఖర్చులకు వినియోగమవుతోందని స్థానికులు అంటున్నారు.

**పరిష్కార మార్గాలు**

పల్నాడు జిల్లా కలెక్టర్ బి అరుణ్ బాబు ఆదేశాలను అమలు చేయాలంటే మైనింగ్ లైసెన్స్‌లు, తవ్వకాల వివరాలను బహిరంగంగా అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. అక్రమ మైనింగ్‌లో పాల్గొన్న వారిపై, రాజకీయ నాయకులు అయినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఫిర్యాదులను ప్రోత్సహించడానికి, స్థానికులకు రక్షణ కల్పించాల్సి ఉంది. తవ్వకాల వల్ల దెబ్బతిన్న భూములు, నీటి వనరుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పల్నాడు జిల్లాలో అక్రమ మైనింగ్ సమస్య ఒక సంక్లిష్ట సమస్యగా మారింది, దీని వెనుక రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలు స్వాగతించదగినవి అయినప్పటికీ వాటి అమలు పారదర్శకంగా, ఒత్తిడులకు లోనుకాకుండా జరగాలి. లేకపోతే ఈ సమస్య మరింత జటిలమై, స్థానిక రైతులు, పర్యావరణం మరింత నష్టపోతాయి. ఈ అక్రమాలను అరికట్టడానికి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పని భారమా? రాజకీయకోణమా?

**మొదటి పేజీ తరువాయి**

ఉద్యోగ వచ్చిన రోజు నుండే డిప్యూటేషన్ పై ఇక్కడి నుండి వెళ్లిపోయేందుకు ప్రయత్నించడం అందుకోసం ఇటీవల శాసనసభ్యుల నుండి అమాత్యుల నుండి సిఫారసు లేఖలు తెచ్చుకోవడం ఇక్కడ గతంలో పనిచేసిన కమిషనర్ ఆయన రిలీవ్ చేయకపోవడం వంటి అనేక సంఘటనలు జరిగాయి. ఇక్కడకు ఎన్నికల సమయంలో కమిషనర్ గా వచ్చి ఇటీవల వరకు పనిచేసిన బండి శేషన్న బదిలీ అనంతరం గుంటూరులో అడిషనల్ కమిషనర్ గా పనిచేస్తున్న చల్లా ఓబులేసు అనే వ్యక్తి తెనాలి కమిషనర్ గా బదిలీ అయ్యారు. కానీ తెనాలిలో బాధ్యత స్వీకరించకుండానే ఉన్నచోటే ఉండిపోయారు . కొంతకాలం ఆరోగ్య శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ లేకపోవడంతో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న లక్ష్మిపతి రావు అన్ని బాధ్యతలు భుజాన వేసుకొని అన్ని తానై మోశారు. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ మొవ్వ ఏసుబాబు బదిలీపై తెనాలి ప్రజారోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ గా ఎవరు రాకపోవడంతో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న లక్ష్మీపతిరావుకు పూర్తి బాధ్యతలు ప్రభుత్వం ఇచ్చింది. నాడు తడి, పొడి చెత్త సేకరణకు తెనాలి పురపాలక సంఘం నాందిపలికి ఆదర్శ మున్సిపాలిటీగా దేశవ్యాప్తంగా మన్ననలు అందుకుంది. దేశంలోని అనేక పురపాలక సంఘ అధికారులు ఇక్కడ అమలౌతున్న విధానాలను అధ్యయనం చేసేందుకు వచ్చేవారు. దీంతో పాటు అనేక కార్యక్రమాలు అమలు చేసి దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులు అందుకుంది. స్వచ్చత కార్యక్రమాల నిర్వహణలోనూ పురపాలక సంఘం అగ్రగామిలో నిలిచింది. నేడు పాలకుల నిర్లక్ష్యమో లేక అధికారుల అలసత్వమో పురపాలక సంఘం అనేక రంగాల్లో వెనుకబడిందని పుర ప్రజలు వాపోతున్నారు. పురపాలన గాడిలో పడేదెప్పుడు అన్న ఆందోళన వారు వెలిబుచ్చుతున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు పనిచేసిన కమిషనర్ పట్టణ అభివృద్ధిని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్న విమర్శలు ఉన్నాయి. క్రింది స్థాయి అధికారులను వేధించడం పనులన్నీ తనకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆయన సిద్ధహస్తుడన్న పేరు సంపాదించారు. గత నెలలో అయన బదిలీపై వెళ్లారు. అప్పటి నుండి మున్సిపల్ కమిషనర్ నియామకం జరగలేదు. ఆయన స్థానంలో గుంటూరు కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా పని చెస్తున్న ఓబులేసు ను తెనాలి మున్సిపల్ కమీషనర్ గా నియమించారు. ఆయన బాధ్యతలు చేపట్టకుండానే వెనుదిరిగారు. బాధ్యతలు చేపట్టా కుండానే ఆయన వెనుదిరగడం వెనుక రాజకీయ కారణాల లేకా పని భారమా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. తెనాలి పురపాలక సంఘంకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అటువంటి మున్సిపాల్టీలో పని చేసేందుకు నేడు కీలక అధికారులు వెనుకంజ వేయడంపై పలు అనుమానాలకు తావిస్తున్నది. దీంతో పురపాలన ఇంచార్జ్ అధికారులతోనే కొనసాగుతుందా అన్న అనుమానాలు ఉన్నాయి. జిల్లాలో ఏకైక స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా తెనాలికి పేరు ఉంది. అటువంటి మున్సిపాల్టీలో పాలన ఇంచార్జులతో పాలన సరిపెట్టడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాలా, పరిపాలన మార్పులా, రాజకీయ కథనాల అన్నది అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

**గాడి తప్పుతున్న పాలనలో కానరాని అభివృద్ధి**

కూటమి ప్రభుత్వం కలసి పనిచేస్తున్నామని చెబుతున్న ఆచరణలో కానరావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల మధ్య అంతర్గతంగా విభేదాలు నెలకొన్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నా యి. కొందరు అధికారులు ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకొని జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. ఎవరి మునుగడ వారు కాపాడుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి సారించడం లేదు. ఒకరికి తెలియకుండా ఒకరు సీటుకు ఎసరు పెట్టుకునే దుస్థితి నెలకొందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ కొందరు తమ పబ్బం గడుపుకుం టున్నారని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల వల్ల మున్సిపల్ కార్యాలయ నూతన నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు కూడా మరుగున పడ్డాయి అన్న ఆరోపణలు వస్తున్నాయి.దీంతో అభివృద్ధి నామమాత్రంగానే మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తన పర్యటనలో అనేక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపారు. ఆయన చెప్పిన పనులు మినహా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అధికారులు విఫలమౌతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

# ప్రజలు మెచ్చిన నాయకుడు నసీర్

**మొదటి పేజీ తరువాయి**

14వ వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పాలనలో వందకు ఎన్ని మార్కులు వేస్తారంటూ ప్రజలను అడిగారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై తామంతా సంతోషంగా ఉన్నామని, వందకు వంద మార్కులు వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన మాట చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. పింఛన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెలా ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఏ ఒక్కరు బాధపడకూడదని కృత నిత్యంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 200 మందికి రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా భరోసా కల్పించామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ లో పేదలకు మరింత వైద్య సేవలు అందించేందుకు దాతలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పీ4 కార్యక్రమం ద్వారా పేదరికంపై యుద్ధం చేయబోతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్,కార్పొరేటర్ వేముల జ్యోతి, దేవళ్ల వెంకట్, వహీద్, చల్లా ఆంజనేయ ప్రసాద్, అచ్చి కిరణ్, సాదినేని శ్రీనివాసరావు, కొంపల్లి మాలకొండయ్య, రవి, కోటేశ్వరరావు, కలాం, జానీ, అన్సారి, మధు, వేముల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 11న వెలగపూడిలో ప్రపంచ జనాభా దినోత్సవం

## హాజరుకానున్న సీఎం చంద్రబాబు

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఈ నెల 11 వ తేది తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో " ప్రపంచ జనాభా దినోత్సవం " సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, బారీ కెటింగ్ , వాహనాల పార్కింగ్ , సీటింగ్ , త్రాగునీరు , పారిశుద్ధ్య పనులు తదితర నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు , సిపిఓ శేషశ్రీ , డిపిఓ నాగసాయి కుమార్ , పీడీ డ్వామా శంకర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు ,తుళ్ళూరు డిఎస్పీ మురళి కృష్ణ, యంపీడీఓ శిల్ప , తుళ్లూరు మండల తహసిల్దార్ సుజాత తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఎస్టీల ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఎస్టీల ఉద్యోగ నియామకాలు, ఎస్టీ విద్యార్థులు , కాలర్స్ అడ్మిషన్స్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారో లేదో పరిశీలించడానికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయానికి రావడం జరిగిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి.శంకర రావు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం




ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ బిల్డింగ్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి.శంకర రావు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సెక్రెటరీ కే. రామ శేషు , కలసి విద్యాలయ వైస్ ఛాన్సలర్ , ఫ్యాకల్టీ , టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ , స్టూడెంట్స్ , కాలర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోస్టర్ పాయింట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఎస్టీలు రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కులను ఉపయోగించుకోవాలని , మనకు ఎదురైన సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావలన్నారు. విద్య గొప్ప ఆయుధం అని , విద్యార్థులు చక్కగా చదువుకోవాలని , ఎన్ని కష్టాలు ఎదురైన మనం ఏమి సాధించగలమో నోరు తెరిచి మాట్లాడాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా వుంటే చెప్పవచ్చని , చెప్పలేనివి వ్రాసి ఇవ్వవచ్చని , రాష్ట్ర ఎస్టీ కమిషన్ మీ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. యూనివర్సిటీలో రాజ్యంగా నియమాల ప్రకారం పూర్తి స్థాయిలో ఉద్యోగులు పని చేస్తున్నారా , బ్యాక్ లాగ్ ఖాళీలు ఏమైనా వున్నాయా అని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ లు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వర్గాలకు చేరువ కావాలంటే వున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. యూనివర్సిటీలో స్కాలర్ షిప్ , హాస్టల్ ఫెసిలిటీ , తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముందుగా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ గంగాధర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మురళి ధర్ రావు లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి.శంకర రావు కు పుష్పగుచ్చాలు అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ రత్నశీలమణి , ప్రొ. జి. సింహాచలం , వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి




**పెదకాకాని మేజర్ న్యూస్ :** జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు పెదకాకాని ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ, ఆటో కార్మికులు సమ్మె కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కేతినేని అగస్టీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేలా ఉన్నాయని, నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా నిలువరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, పోస్టల్, ఎల్ఐసి, ఓడరేవులను ప్రైవేటుపరం చేసి బడా వ్యాపారవేత్తలకు దారా దత్తం చేసే ఆలోచనను విరమించుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి పెండింగ్లో ఉన్న 46000 క్లైములకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఆటో రంగాన్ని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న ఆటో కార్మికులను ఆదుకోవడానికి, ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఈ చలనాలు రద్దు చేయాలని, ఆటో కార్మికులకు జీరో ఫైనాన్స్ వడ్డీలతో బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సార్వత్రిక సమ్మెలో పాటిబండ్ల డేవిడ్ రాజు సిపిఐ గ్రామ కార్యదర్శి, సొలస వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీను, ఒగ్గు కోటేశ్వరరావు ఈశ్వరరావు నరసింహారెడ్డి డి దేవదాస్ ఎన్ సత్యనారాయణ దేవదాసు పున్నారావు వెంకటేశ్వరరావు జె శ్రీనివాసరావు కట్టెబోయిన శ్రీనివాసరావు ఉమా శ్రీకాంత్ విజయలక్ష్మి, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన పార్వతీ అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ పుష్పాద్రి లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ఆకాశ మల్లేశ్వర స్వామి వారి క్షేత్రం .లక్షీనరసింహపురం, నల్లపాడు, నందు గల క్షేత్రంలో అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా శాకాంబరీ అలంకరణ ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమానికి గుడి కమిటీ సభ్యులు వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




**తెనాలి(కొల్లిపర), మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం కొల్లిపర సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించి గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశమునకు ఎం జై ప్రద అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి సిఐటియు జిల్లా నాయకులు ఎన్ భావనారాయణ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ఇప్పటివరకు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లుగా మార్చటం దుర్మార్గం అన్నారు. కార్పొరేట్ లో లాభాల కోసం కార్మిక వర్గం ప్రజల మీద భారాలు వేయటం జరుగుతుందని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యతతో ఈ దాడిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధరల చట్టం కోసం డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కోసం చేసే పోరాటంలో కార్మిక వర్గం రైతాంగానికి అండగా నిలబడాలని కోరారు. విశ్రాంత బ్యాంకు అధికారి కొల్లి శివనాగిరెడ్డి పోరాటాలు మినహా మరేది పరిష్కారం కాదని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం రైతాంగం పట్ల ముందుగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో నిర్మల, జ్యోతి, జి సుందర్ రావు, మల్లోల రమేష్, దేవ కుమారి శేషారత్నం, గీతాబాయి, షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలకు అదనపు పనిభారాన్ని తగ్గించాలని పల్నాడు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి కోరారు. బుధవారం స్థానిక బస్టాండు ఏరియాలో ఆశా కార్యకర్త సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు పట్ల పై అధికారులు చులకన భావంతో మాట్లాడటం తగదన్నారు. కేటాయించిన పనులు కంటే అధికంగా పనులు చెప్పడం, చేయించడం సరైన విధానం కాదన్నారు. పని భారమైంది అని అడిగిన వారిపై మీరు స్వచ్ఛందంగా పనిచేస్తామని సంతకాలు పెట్టి వచ్చారని బెదిరించడం సమంజసం కాదన్నారు. ఇటువంటి పద్ధతులు మార్చుకోవాలన్నారు. రాజ్యాంగం ప్రకారం పనికి తగ్గ వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు తమ సమస్యలను ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొడవర్రు పెద్ద కొండూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది






**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెద కొండూరు గొడవర్రు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయబాబు నిర్వహించారు. రైతులకు బీజామృతం తయారీతో పాటు వరి విత్తన శుద్ధి చేయు విధానం డెమో పద్ధతిలో తెలియజేశారు . విత్తన శుద్ధి వల్ల విత్తన మొలక శాతం ,పంట తొలి దశలో ఆశించే చీడ పీడల నుంచి పంటను కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలియజేశారు. అన్నదాత సుఖీభవ అభ్యర్థనల స్వీకరణ గడువు జులై 13 వ తేదీతో ము.గియ నున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ప్రజ్ఞాన బాబు, వి ఏ ఏ పవన్ కుమార్ ,ఏపీ సీ. ఎన్ ఎఫ్ సిబ్బంది జ్యోతి ,మౌని,క దీప్తి ,లక్ష్మీ దుర్గ ,ఫార్మర్ సైంటిస్ట్ దిలీప్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎంసి పిఐ, ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో పట్టణ భారీ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా సిపిఐ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, ఎం సిపిఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వాలు ఆదిశలో కనబడటం లేదన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించటం దుర్మార్గం అన్నారు. 8 గంటల పని దినాలను కాదని 12 గంటల పాటు పని చేయాల్సిందే అంటూ చట్టాలను మార్పు చేయడం కార్పొరేట్ సిద్ధగురు దోచి పెట్టడమే న్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పిస్తున్న ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడంలో అర్థం లేదన్నారు. నాడు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించిన నేటి పాలకులు వాటిపై ఇప్పుడు నోరు మెదపకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇటుపడతారు లేక రైతులు విలవిల లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. కార్యక్రమంలో కుందుర్తి వీర బ్రహ్మచారి, వీరాచారి, చెన్నకేశవరావు, బద్రి, నాగార్జునకొండ, శివ, బ్రహ్మం, మహేష్,శివ, రమణ, శివ, అన్నమ్మ నాగరాజు, ప్రకాష్, సంపూర్ణమ్మ, కోటేశ్వరమ్మ, పార్వతి, హనుమంతు, దేవళ్ళ కోటేశ్వరరావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# కూటమి పాలనలో గడపగడపకు సుపరిపాలన : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**వినుకొండ మేనేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు సుపరిపాలన అందుతూ ప్రజలు సురక్షితంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమం వినుకొండ మండలంలోని చీకటి గల పాలెం గ్రామంలో నిర్వహించగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. గత వైసిపి పాలనలో గంజాయి, గుట్కా డ్రగ్స్ ఆంధ్రగా మార్చి యువతను నాశనం చేశారని అన్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించడం, ఎదిరించిన వారిని హత్యలు చేయటం ఇలా దుర్మార్గపు పాలన సాగించారని అందుకు 151 యొక్క స్థానాల నుంచి 11 సీట్లకు పరిమితం చేసి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికారన్నారు. నాడు భయంతో రాష్ట్రాన్ని వీడి పరిశ్రమలు పారిపోయి యువత ఉద్యోగ ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. కూటమి పాలనలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 9 లక్షల 30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని, తద్వారా రాష్ట్రంలో 8 లక్షల మంది యువతకు ఉద్యోగ ఉపాధి రాబోతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం కార్యక్రమాలకు చేయూత ఇవ్వాలి



**లాలుపురం (గుంటూరు), మేజర్ న్యూస్:** గ్రామంలో సంపూర్ణ పారిశుద్ధ్యం కార్యక్రమాలకు ప్రజలు చేయూత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి బివి సాయికుమార్ కోరారు. గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. పారిశుద్ధ్యం అమలుకు సంబంధించి కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామ ప్రజలతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సుభాని, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే తనయుడు డా.ఆదిత్య



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు తనయుడు డా.చదలవాడ ఆదిత్య లింగంగుంట్ల ప్రభుత్వ వైద్యశాల నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆనంద్‌ను పరామర్శించారు ఆరోగ్య పరిస్థిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు మనోధైర్యాన్ని అందించారు వారితో టీడీపీ యువత ఉన్నారు.


## సొసైటీ చైర్ పర్సన్‌గా ఏటుకూరి రత్న కుమార్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 75తాళ్లూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్ పర్సన్ గా పెదకూరపాడు గ్రామానికి చెందిన ఏటుకూరి రత్న కుమార్ ను ప్రకటించారు. బుధవారం 75 తాళ్లూరు పిఎసిఎస్ కమిటీని విడుదల చేశారు. అందులో చైర్ పర్సన్ గా పెద్ద కూరపాడు గ్రామానికి చెందిన రత్నకుమార్, సభ్యులుగా 75 తాళ్లూరు గ్రామానికి చెందిన కె సుందరరామిరెడ్డి, బలుసుపాడు గ్రామానికి చెందిన బండి అప్పారావును ప్రకటించారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ చైర్ పర్సన్‌గా నియమించటానికి కృషి చేసిన పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు. రత్నకుమార్ ను ఇద్దరు సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభినందించారు.

## గుంటూరు నగర పాలక సంస్థ

**మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో మిషన్ గ్రీన్ ద్వారా 5 లక్షల మొక్కలు నాటడం ద్వారా గ్రీన్ గుంటూరు సాధన జరుగుతుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ నసీర్ తెలిపారు. బుధవారం వారు కాకాని రోడ్, నందివెలుగు రోడ్, పొన్నూరు రోడ్లలో పర్యటించి, నగరంలోకి ప్రవేశ మార్గాలైన ప్రధాన రోడ్లకు ఇరువైపులా, సెంట్రల్ డివైడర్లపై మొక్కలు నాటడం, ఆక్రమణల తొలగింపు చేపట్టాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. నగరంలో మిషన్ గ్రీన్ అమలుకు వార్డ్ ల వారీగా మొక్కలు నాటడంతో పాటు ప్రభుత్వ స్థలాల్లో, పార్క్‌లలో, వాకింగ్ ట్రాక్ లలో, ప్రధాన, అంతర్గత రోడ్ల వెంబడి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటునట్లు వారు తెలిపారు. అనంతరం సంగడి గుంట ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించి, అందులో వీధి లైట్లు, పిచ్చి మొక్కల తొలగింపు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# సత్తెనపల్లిలో విజయవంతమైన కార్మిక సమ్మె





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. లేబర్ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలని ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ కమిటీ డిమాండ్ చేసింది. దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మె లో భాగంగా బుధవారం ఎ.ఐ.టి.యు.సి సత్తెనపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం, సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాలని, సిపియస్ రద్దు, ఉద్యోగ రక్షణ, ఆరోగ్య భద్రత, పనిగంటలు నియంత్రణ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ తదితర అంశాలతో పాటు ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ లకు దోచి పెట్టే విధానాలను నిరసిస్తూ కార్మికులు అమరావతి బస్ పాయింట్ సెంటర్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు న్యాయవాది నరిశేటివేణుగోపాల్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డిఆర్ మస్తాన్, ఇసిరెడ్డి అంజిరెడ్డి, ఆర్. కోటేశ్వరరావు ,వెంకటేశ్వర్లు, షేక్ మాబుసుభాని, పెద్దకూరపాడు బాబు, చెన్నారావు, దారా మరియ దాసు, కిరణ్, బాబు, దానయ్య, రాజు, నగేష్ ,నాగేశ్వరరావు, సూరిబాబు, వెంకట్రావు, శ్రీనివాస్, చారి పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో ప్రధాన రహదారిపై ప్రజా సంఘాలు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ ఆందోళనలు చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల్ని,కార్మికుల వెన్నుముక విరిచే చట్టాలు చేస్తుందని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటాలు కొనసాగుతాయని ఈ పోరాటాల్లో రైతులు వ్యవసాయ కూలీలు కౌలు రైతులు కార్మికులు స్కీం వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మొక్కపాటి నరసింహారావు, రావూరి పూర్ణచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జే భగత్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు దుగ్గి మేరమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు అనూష, విద్యార్థి సంఘం నాయకులు డి అమూల్య, యువజన సంఘం నాయకులు డి పెద్దబ్బాయి, అనిల్, రైతు సంఘం నాయకులు బగ్గి వెంకటనారాయణ, సత్యవతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 9వ తేదీ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ





**అమరావతి మేజర్ న్యూస్:** ప్రతినెల 9వ తేదీ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయమని, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచనలను పాటించాలని అమరావతి మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అన్నారు. పెదకూరపాడులోని శ్రీకాకతీయ విద్యాసంస్థల సహకారముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీ వివిధ వైద్య పరీక్షల నిమిత్తం వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు బుధవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ హనుమంతరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డల కొరకు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమరావతి ప్రాంతంలో జనచైతన్య సమితి చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోసుల సరస్వతి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేవరకు వైద్యుల సూచనల మేరకు మందులు బలవత్తరమైన ఆహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి అనారోగ్య సమస్యలురావు అని అన్నారు. ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలని పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని ఈ సృష్టికి మూలమే మాతృత్వం అని అలాంటి వారికి పౌష్టికాహారాన్ని అందించి సేవ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు మద్ది దాత్రి నారాయణ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల హనుమంతరావు,ఆసుపత్రి సిబ్బంది మేకల శ్రీనివాసరావు, షేక్ సంసుద్దీన్,గండు నవీన్, మేకల రామారావు అశోక్, జన చైతన్య సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు పెరుగన్నం, కోడిగుడ్లు,డ్రై ఫ్రూట్స్ లడ్డులు,ఖర్జూర పండ్లు, మామిడి కాయలు,బెల్లంతో తయారుచేసిన కొబ్బరి లౌజ్ పంపిణీ చేశారు.

# వినాశకరమైన ప్రైవేటీకరణ విధానాల్ని రద్దు చేయాలి

- 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో కార్మిక సంఘాలు మరియు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గాంధీ పార్క్ వద్ద సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్ని విడనాడాలని దేశ సంపదని ఆదాని అంబానీలకు తాకట్టుపెట్టి విధానానికి చెక్కు పెట్టాలని అదేవిధంగా లేబర్ కోర్స్ రద్దు చేయాలని కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని దేశంలో పెరిగిపోతున్న నిత్యాసర వస్తు ధరలు తగ్గించాలని కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ విధానాల్ని క్రమబద్ధీకరించాలని సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఇంకా ఈ యొక్క సభలో అనేకమంది కార్మిక సంఘ నాయకులు మాట్లాడటం జరిగింది ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఆఫీసు నుండి ఆర్డీవో కార్యాలయం మరియు గాంధీ పార్క్ వం-కు ర్యాలీగా నిర్వహించి సావిత్రి సమ్మెని విజయవంతం చేసిన ప్రతి కార్మికుడికి ఏఐటియుసి మరియు కార్మిక సంఘాల పక్షాన విప్లవ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య ఏరియా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె చిన్న జాను సైదా బ్రహ్మయ్య నాగేశ్వరావు శాంసంగ్ మస్తాన్ వందనం సూర్యనారాయణ రెడ్డి రాంబాబు దీనమ్మ అరుణ్ బాబు యాకోబు చంద్రపాల్ రాజు శ్రీనివాస్ రెడ్డి చిట్యాల పిచ్చి రెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు సమ్మెకు నాయకత్వం వహించారు....

# దుగ్గిరాలలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక సమ్మె



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక కర్షక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె దుగ్గిరాలలోప్రశాంతంగా ముగిసింది. దుగ్గిరాల గ్యాస్ కంపెనీ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. మండల కార్యదర్శి జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగాల పరిరక్షణకు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు కేవీపీఎస్ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు .బిజెపి అధికారంలోకి రాకముందు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చిన తదుపరి లేవని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని విమర్శించారు.కార్మికుల హక్కులను కాలరాస్తూ పని గంటలు పెంచి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీలు అదే కోవలోనడుస్తున్నాయన్నారు .స్వాతంత్రం వచ్చిన తొలినాలలో ప్రభుత్వ రంగం దేశ అభివృద్ధికి పునాదిగా సాగిందని ప్రభుత్వ రంగం ప్రజలకు కావలసిన పునాదిని ఏర్పాటు చేయడమే కాకుండా రిజర్వేషన్స్ అయ్యాయని గుర్తు చేశారు .మతోన్మాద మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు కారుషోకగా కట్టబెడుతుందని ఆరోపించారు. ఆంధ్రుల ఆత్మ గౌరవ హక్కు విశాఖ హక్కు పేరుతో 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరించేందుకు కేంద్రం యోషిస్తుందని విమర్శించారు .రాష్ట్రంలో అధికారపక్షంలోని టిడిపి జనసేన ప్రధాన ప్రతిపక్ష వైసిపి పార్టీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తామని ప్రకటించలేక పోతున్నట్లు విమర్శించారు .అత్యంత ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించకుండా ప్రైవేట్ కంపెనీలకు ధారా దత్తం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశిస్తుందని ఆరోపించారు . ఉక్కు పరిరక్షణకు కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిస్తున్నారని దళిత సామాజిక సంఘాల మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు .అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల వల్ల కనీస వేతనం పని గంటలు ,పిఎఫ్ గ్రాట్యూటీ తదితర. ప్రయోజనాలు సాధించుకోగా ఆ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు మతోన్మాద కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు . ఈ లేబర్ కోడ్స్ అమలు చేసే ఉద్యోగులు కార్మికుల భవిష్యత్తు అంధకారం కానున్నదని పేర్కొన్నారు .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ను నిరోధించేందుకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఏడవ వేతన సంఘం సిఫార్సులు మేరకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎన్. యోగేశ్వరరావు,వై. స్టాలిన్, కే. కోటేశ్వరరావు, ఎం. నాగమల్లేశ్వర రావు, టీ . జయ ,వై .,బ్రహ్మేశ్వర రావు ఏ . పాములు, వి. శేషగిరి, బి . నరసింహ ,వెంకటేశ్వర్లు , శ్రీరాములు ,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలి

▸ సార్వత్రిక సమ్మె విజయవంతం-పట్టణంలో భారీ ర్యాలీ




**చిలకలూరిపేట,మేజర్‌న్యూస్ :** మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని వామపక్షలు, ప్రజాసంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మెసూపర్ సక్సెస్ విజయవంతమైంది. సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎన్.ఆర్.టి. సెంటర్ నుంచి గడియార స్తంభం, కళామంది ర్ సెంటర్ భారీగా ర్యాలీ వరకు జరిగింది. కళామందిర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు, వ్యవసాయ రంగంలో ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందన్నారు. కొవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవన్నారు. దేశంలో ప్రభుత్వ రంగంలో నవరత్నాలుగా పేరొందిన రైల్వేలు, ఎల్ఐసీ, విమానయానం, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడిన 70 కోట్ల జనాభాపై వ్యవసాయ చట్టాల ద్వారా దాడి చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశంలో అధికార గర్వంతో సకల రంగాలను నాశనం చేయాలని చూస్తున్న బీజేపీ విధానాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీఐటీయూ మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఐద్వా నాయకురాలు పి. భారతి, నాయకులు ప్రతాపరెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య,అంజయ్య, రైతు సంఘం నాయకులు చంద్ర కొండలరావు,కసా సాంబయ్య, చౌటుపల్లి నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్,బ్యాంక్ ఉద్యోగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుదారులుగా గుర్తించాలని డిఎఫ్ఓకి వినతిపత్రం అందజేత





**పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామ పంచాయతీ శివారు వేమగిరి అటవీ ప్రాంత నివాసులమైన తాము గత నాలుగు తరాలుగా స్థానికంగా నివాసం ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నామని తమని హక్కుదారులుగా గుర్తించి ఇళ్లకు వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ వేమగిరి గ్రామస్తులు డి.ఎఫ్.ఓ కృష్ణప్రియ కి బుధవారం వినతి పత్రం అందించారు. తాతలు, ముత్తాతల కాలం నుండి అక్కడే ఉంటున్నామని, నమ్మకాలు, విశ్వాసాలు, ఆత్మీయతలు, అనురాగాలు అన్ని వేమగిరి గ్రామంతోనే ముడిపడి ఉన్నాయన్నారు. తరాలు మారుతున్నా ఎలాంటి హక్కులను పొందలేక పోయామని వేమగిరి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు, భూహక్కులు లేకపోవడం వలన 210 కుటుంబాలు రవాణా, ప్రజా పంపిణీ ఉపాధి హామీ వంటి సౌకర్యాలకు దూరంగా జీవనం సాగిస్తున్నామన్నారు. మా సమస్యకు పరిష్కారం చూపాలని డిఎఫ్వో ని కోరారు. అలాగే కొన్ని కుటుంబాలకు పట్టాలు ఇప్పటికే అందజేశారని మిగిలిన స్టినికులందరికి పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వేమగిరి పాస్టర్ కొత్తపల్లి రమేష్ బాబు సారథ్యంలో వేమగిరి గ్రామస్తులైన శశిరేఖమ్మ , టమాట వలి, కుంభ ఏడుకొండలు, గోంగూర సైదా, వాల్కి భాయ్ , మర్రి కిచ్చారెడ్డి , లక్ష్మీనారాయణ , కొజ్జా కోటేశ్వరరావు, నాంచారయ్య , నందిని శౌరమ్మ, సీతమ్మ, తదితరులు ఉన్నారు.

# వినుకొండ పట్టణంలో డబ్బులు విషయంలో ఒకరిపై ఒకరు కూరగాయల కోసే కత్తితో దాడి





**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో ఆర్కెస్ట్రా ఈవెంట్స్ డబ్బులు పంపిణీలో ఒకే రూమ్ లో ఉన్న ఇరువురు ఒకరిపై ఒకరు కూరగాయల కోసే కత్తులతో దాడి చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం ముట్లగుంట కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే ఒకే రూమ్‌లో నివా సం ఉంటున్న షబ్బీర్, దరియా డబ్బుల విషయంలో మనస్పర్థలు కారణంగా కత్తులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా షబ్బీర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై షామీర్ భాష. సత్యనారాయణలు ఘటన ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులు ని వినుకొండ ప్రభుత్వ వైశాల్ తరలించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం బంధువులు ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్తెనపల్లి రేషన్ గోదాములో ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి తనిఖీ

▸ నిల్వ లోపాలు గుర్తింపు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి సత్తెనపల్లిలో బుధవారం ఆహార గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాముల్లోని ఆహార పదార్థాల నిల్వలు, నాణ్యత, పంపిణీ తీరును పరిశీలించారు. ఆహార భద్రత చట్టాల అమలు తీరుపై ఆరా తీశారు. నిల్వలో లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దాలని అధికారులకు సూచించారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలి

▸ అధికారులను ఆదేశించిన కమిషనర్




**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** పారదర్శక ఎన్నికలకు, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ)ల పాత్ర కీలకమని, బిఎల్ఓలు ఎన్నికల నిబంధనలు, చట్టాలపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని గుంటూరు తూర్పు 95 నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ 94, తూర్పు 95 నియోజకవర్గాల బిఎల్ఓలకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరుగుతున్న శిక్షణ శిబిరంలో కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిఎల్ఓలు క్షేత్ర స్థాయిలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత ప్రాధాన్యత కల్గి ఉంటుందని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విధుల్లో ఏమైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, ఏఈఆర్ఓల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే విధుల్లో భాగంగా అందే ప్రతి క్లైమ్ కి తప్పనిసరిగా ఫైల్ నిర్వహించాలని, అందులో సదరు క్లైమ్ సపోర్ట్ డాక్యుమెంట్స్, పబ్లికేషన్ ఫారాలు, నోటీసు, నోటీసు ఇచ్చినట్లు ఎకనాలాడ్జ్మెంట్, బిఎల్ఓ రిమార్క్స్, ఆమోదించినా, రిజెక్ట్ చేసినా ప్రొసీడింగ్స్, ప్రొసీడింగ్స్ దరఖాస్తుదారుకి అందినట్లు ఎకనాలాడ్జ్మెంట్ వంటివి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నగరంలోని గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల బిఎల్ఓలకు జరుగుతున్న దశల వారీ శిక్షణలో బిఎల్ఓ విధులు, ఎన్నికల నిబంధనలు, చట్టాలపై తెలుసుకోవచ్చని, శిక్షణను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం బుధవారం శిక్షణ అనంతరం బిఎల్ఓలకు పెట్టిన పరీక్షలో ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు.

కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ 94 నియోజకవర్గ ఈఆర్ఓ, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏఈఆర్ఓలు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, రాంబాబు, సూరజ్ కుమార్, సూపరిండెంట్ పద్మనాభరావు, డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పల్నాడు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు పరచాలన్నారు. విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని నిలిపివేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. బిఎన్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టబద్ధత చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు కే శరత్ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానికి, అంబానీలకు కట్టబెట్టడం సరైన చర్య కాదన్నారు. విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక సంఘాల ప్రతినిధులు, స్కీమ్ వర్కర్లు, ఆటో కార్మికులు, రైతు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన
# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




**మేజర్ న్యూస్, చిలకలూరిపేట :** విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి భారత నూతన చట్టాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని గుంటూరు జెసి లా కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని గాంధీ పేట దగ్గర ఉన్నటువంటి ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాలలో త్రిపురం సురేంద్ర ప్రసాద్( నాని), కే పుల్లారావు, ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్,( ఆన్లైన్లో జరిగే మోసాలు) డిజిటల్ అరెస్ట్, గృహహింస, బాల్యవివాహాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్, భారతీయ న్యాయ సంహిత తదితరాంశాలపై మాట్లాడడం జరిగినది. విద్యార్థులు ఈ వయసులోనూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తు లో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితు లను ధైర్యంగా ఎదుర్కోవచ్చునని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు గారు ఏఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపో తుల నాగేశ్వరరావు, నాయుడు సాయి శ్రీనాథ్, హేమంత్, మధు, హర్ష జెసి లా కళాశాల విద్యార్థులు సయ్యద్ షక్రియ , బి. మాధురి , డి. దేవ కుమార్, హుస్సేన్ బి, షేక్ అప్సర, గీతిక, రవి ప్రకాష్, క్రాంతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ మంత్రిత్వశాఖ, మేరా యువ భారత్ గుంటూరు, పేస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం అబ్బూరులో ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వము అలాగే రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తెనపల్లి మండల డిప్యూటీ ఎం డి ఓ ఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... యువత కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలపై అవగాహనా కలిగి ఉండటం వలన సద్వినియోగం అవుతాయన్నారు. అబ్బూరు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ఎస్ శివజ్యోతి మాట్లాడుతూ సరైన అవగాహన ఉన్న లబ్దిదారులు మాత్రమే వాటిని నేరుగా వినియోగించుకో గలుగుతున్నారన్నారు. సంక్షేమ పథకాల వివరాలు ప్రతి ఒక్కరి కి చేరే విధముగా ముఖ్యంగా యువత కృషి చేయాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమము లో పాల్గొన్న ఇతర అతిథులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్సేటీ తరుపున ఏ నూకాంజలిదేవి, సీ ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ కే మరియదాస్, కొమ్ము రాజు, ఈ డేనియల్ జోసెఫ్, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమములో వివిధ పథకాల వివరాలతో గోడ పత్రికలు ప్రదర్శించారు. అలాగే సమాచారం ప్రతి ఒక్కరికి అందచేశారు.

## వినుకొండకు పాకిన రప్పా రప్పా రాజకీయం




**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల బ్యానర్ పై రప్ప రప్ప అని వెలవడంతో జయంతి వేడుకలలో రప్పా రప్పా చుట్టూనే రాజకీయం నడుస్తుంది మాజీ సీఎం జగన్ రాప్పా..రాప్పా అంటే తప్పు ఏంటి అని సమర్ధించటంతో చెలరేగిపోతున్న వైసిపి నాయకులు దివంగత కాంగ్రెస్ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కి రాప్పా..రాప్పా కి సంబంధం ఏంటి. రాష్ట్రంలో దివంగత కాంగ్రెస్ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు పురస్కరించుకొని ఘనంగానే వేడుకలు నిర్వహించారు. కానీ వినుకొండ నియోజక వర్గంలోని కొన్ని గ్రామాల్లో వైఎస్ఆర్సిపి సైకోలు రెచ్చిపోయి రప్పా...రప్పా..అంటు ఒకరు.. ఇంకొకరు సినిమా చూపిస్తాము అంటు.. గ్రామాల్లో బ్యానర్లు కట్టి .. హల్ చల్ చేశారు. పచ్చగా ఉండే గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. దీంతో గ్రామాల్లో వర్గ ఏర్పాటు చేస్తూ, కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు వారి స్వార్థం కోసం యువకులకు మద్యం, మత్తు పదార్దాలకు అలవాటు చేసి ఆ మత్తులో ఇటువంటి ఇటువంటి బ్యానర్లు వేసి యువకులను బలి చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వీరిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు యువకుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక
# విధానాలపై ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి







**రెంటచింతల మేజర్ న్యూస్ :** మాచర్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎంసి పిఐ, ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో పట్టణ భారీ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా సిపిఐ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, ఎం సిపిఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వాలు ఆదిశలో కనబడటం లేదన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించటం దుర్మార్గం అన్నారు. 8 గంటల పని దినాలను కాదని 12 గంటల పాటు పని చేయాల్సిందే అంటూ చట్టాలను మార్పు చేయడం కార్పొరేట్ సిద్ధగురు దోచిపెట్టడమే న్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పిస్తున్న ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడంలో అర్థం లేదన్నారు. నాడు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించిన నేటి పాలకులు వాటిపై ఇప్పుడు నోరు మెదపకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇటుపడతారు లేక రైతులు విలవిల లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. కార్యక్రమంలో కుందుర్తి వీర బ్రహ్మాచారి, వీరాచారి, చెన్నకేశవరావు, బద్రి, నాగార్జునకొండ, శివ, బ్రహ్మం, మహేష్, శివ, రమణ, శివ, అన్నమ్మ నాగరాజు, ప్రకాష్, సంపూర్ణమ్మ, కోటేశ్వరమ్మ, పార్వతి, హనుమంతు, దేవళ్ళ కోటేశ్వరరావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## బహుళ అంతస్తుల ర్యాంపులు రోడ్డు మీదకు రాకూడదు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల పై నిర్మాణాలు చేయకుండా, డ్రైనేజి లైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేయాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఏటి అగ్రహారం, వెంకటరమణ కాలనీ, రామిరెడ్డి నగర్, ఎన్జీఓ కాలనీ, శ్యామల నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్‌గా విశేష సేవలు అందించిన డాక్టర్ అమృతం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆన్ హెల్త్(సిఎంఓహెచ్)గా అనతికాలంలోనే అందరి మన్ననలను డాక్టర్ అమృతం పొందారని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఏలూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిగా పదోన్నతి పొందిన డాక్టర్ అమృతం బుధవారం గుంటూరు నగర సిఎంఓ హెచ్ గా రిలీవ్ అవుతున్న సందర్భంగా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు చేపట్టిన పలు సంస్కరణలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో డాక్టర్ అమృతం సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పట్ల కూడా ఎంతో సానుకూలంగా ఉదార స్వభావంతో తమ దృష్టికి తెచ్చేవారన్నారు.

అనంతరం అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డాక్టర్ అమృతంని పూల బొకేలు, శాలువాలు అందించి అభినందించారు.


కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్ఓలు (ఇంచార్జి) రామారావు, సోమశేఖర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో వసతులు కల్పించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లకు ఆహారం కోసం వచ్చే ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ బుధవారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి ఆహార నాణ్యత, క్యాంటీన్లలో వసతులు అడిగి తెలుసుకొని సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లకు నోడల్ అధికారులు ప్రతి రోజు వెళ్లి ఆహార నాణ్యత, సిబ్బంది పనితీరు, ఇచ్చే టోకెన్లను, వసతులను పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేయడం ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయవచ్చన్నారు. క్యాంటీన్లలో త్రాగునీటిని సమగ్రంగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కుమారస్వామి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కమదన కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ హాల్లో బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ 2025 – 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కమదన కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా పి. భవాని వియస్, ప్రధాన కార్యదర్శిగా కోపూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి. మాణిక్యం, ట్రెజరర్ గా ఎం. లోకేశ్వరి. లైబ్రేరియన్ గా ఎస్. వి. కోటేశ్వరరావు, లేడీస్ రిప్రజెంటేటివ్ గా పి. నవ్యలను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను బార్ అసోసియేషన్ సీనియర్ అడ్వకేట్. డి. చెన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన ఎగ్జిక్యూటివ్ కమిటీకి సీనియర్ అడ్వకేట్. రెడ్డి సాంబశివరావు, న్యాయవాదులు, పుర ప్రముఖులు పట్టణ వ్యాపారస్థులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# మన్నవ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న పెన్షనర్లు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి యూనిట్ తరఫున బుధవారం ర్యాలీ జరిగింది. అరండల్ పేట 15వ లైను యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ డివిజనల్ ఆఫీసు ముందు స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మన్నవ సాంబశివరావు ఆధ్వర్యంలో అమరావతి యూనిట్ లీడర్స్ , పెన్షనర్లు అందరూ బుధవారం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు. సాధారణ భీమా పెన్షనర్లు అందరూ కూడా సమ్మె ర్యాలీలో పాల్గొన్నారు సంఘీభావం తెలిపారు. తమ డిమాండ్లు తప్పక సాధించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. డిమాడ్లు ఇలా ఉన్నాయి. ఏకరీతి 30% కుటుంబ పెన్షన్, పెన్షన్ అప్‌డేషన్, ఎల్ఐసి తో సమానంగా పనిచేసే ఉద్యోగులకు తక్షణ వేతన సవరణ, , పెండింగ్‌లో ఉన్న అన్ని పెన్షనర్ సంబంధిత సమస్యల సెంట్రల్ గవర్నమెంట్ వారు జిప్సా కంపెనీల వారు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాల నివారణపై బ్యాంక్ మేనేజర్లతో సమావేశం




**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో గుంటూరు జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో సైబర్ నేరాల నిరోధానికి సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణకు పోలీసు శాఖ మరియు బ్యాంకులు కలిసి సమన్వయంతో పనిచేయడం అవసరం. సాంకేతికత పెరుగుతున్న తరుణంలో సైబర్ మోసాల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు ముందస్తు సమాచారం మరియు అవగాహన కల్పించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

ప్రధానంగా చర్చించిన అంశాలు:

1. బాధితులు 1930 నేషనల్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా సమీపంలోని పోలీస్/బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు.
2. NCRB పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసిన బాధితులకు %ఖీ×=% అవసరం లేకుండా సహాయం చేయబడుతుంది %–% ఇది నేర నివారణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది.
3. ఖాతాదారులు ఇతర రాష్ట్రాల్లో లేదా విదేశాల్లో ట్రాన్సాక్షన్‌లు జరిపే సమయంలో బ్యాంకులు వారిని ఒకసారి హెచ్చరించి ఆ లావాదేవీల నిజత్వాన్ని పరిశీలించాలి.
4. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, లోన్ యాప్ మోసాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించాలి. ఈ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి.
5. మొబైల్ ఫోన్లు మరియు బ్యాంకింగ్ వ్యవస్థల ద్వారానే ఎక్కువ సైబర్ నేరాలు జరుగుతున్నందున, ఈ మార్గాల్లో వినియోగదారులను అప్రమత్తం చేయడం అత్యంత కీలకం.
6. టెలీకాన్ఫరెన్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్ వంటి కమ్యూనికేషన్ చానల్స్ ద్వారా ఖాతాదారులకు సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. "సైబర్ నేరాల బాధితులకు అండగా ఉండి, వాటి నివారణకు బ్యాంకుల భాగస్వామ్యంతో మేము కృషి చేస్తాము" అని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ అదనపు ఎస్పీలు జీ. వి. రమణమూర్తి గారు(అడ్మిన్), శ కే. సుప్రజ (క్రైమ్స్), యూనియన్ బ్యాంక్ D G M శ జవహర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి , గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా ,అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఏరియాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి టిడిపి నాయకులు పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుతున్నాయా,గ్యాస్ సబ్సిడీ వస్తుందా,పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం అడిగి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల రమేష్, బెల్లంకొండ రామ గోపాలరావు,గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు,అంద్రా ప్రసాదు, షేక్ ముంతాజ్, మలాట్ రఫీ,గుడిపూడి బాబురావు,మిట్టీ మౌలాలి, ఇంకా పలువురు పాల్గొన్నారు.



# బియ్యం ఎగుమతులకు సహకారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతులకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని ఆహార, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఎగుమతి దారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సులభంగా ఎగుమతులు చేసుకోవచ్చని సూచించారు. మంత్రి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలోని రెండో బ్లాక్‌లోని మంత్రి చాంబర్‌లో కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ:**

రాష్ట్రంలో నుంచి బయటకు వెళ్ళే బియ్యం సరఫరాలో పిడిఎస్ (సబ్సిడీ) బియ్యం కలిపే ప్రసక్తే లేకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే నమోదవుతున్న 6 ఏ కేసులతో పాటు పీడీ యాక్ట్, బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసులు కూడా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు పోర్టు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24/7 సిబ్బంది తో తనిఖీలు చేపట్టాలని, అవసరమైతే చెక్‌పోస్టులు పెంచాలని సూచించారు. కాకినాడ పోర్ట్ వద్ద PDS బియ్యం నియంత్రణ బాగా జరుగుతోందని, అలాగే విశాఖ, నెల్లూరు పోర్ట్ ప్రాంతాలను కూడా మరింత పటిష్టం చేయాలని సూచించారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారులపై కూడా అవసరమయ్యే చోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు.

**అక్రమ రవాణా కేసుల వివరాలు:**

కాకినాడ జిల్లాలో మొత్తం 85కేసులు, అందులో 21కేసులు పోర్ట్ ఏరియాలో. ఉన్నాయని చెప్పారు. విశాఖపట్నం జిల్లాలో 92 కేసులు, అందులో 9 పోర్ట్ ప్రాంతానికి. చెందిన కేసులు ఉన్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో 62 కేసులు, అందులో 6 కేసులు కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కేసులు ఉన్నాయని మంత్రి చెప్పారు.

# ఇంజనీరింగ్ సీట్ల బర్తీలో ఆసక్తి

**– అందుబాటులో ఉన్న సీట్లు 32,240**

**–ఎంసెట్లో అర్హత సాధించిన విద్యార్థి 23,536**

**– కళాశాలలో సీట్లన్ని భర్తీ కానీ స్థితి**






**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** ఈ సంవత్సరం జిల్లాలో సీట్ల సంఖ్య అర్హత సాధించిన విద్యార్థుల కంటే ఎక్కువగా ఉండటం ఆసక్తికరంగా ఉంది. 2025 ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు, కౌన్సెలింగ్ షెడ్యూల్, మరియు ఇంజినీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియ విద్యార్థుల తల్లిదండ్రులలో ఉత్సాహాన్ని నింపుతోంది. ఏపీ ఈఏంసెట్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 33,063 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 23,536 మంది అర్హత సాధించారు, అంటే 71.2 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాలు గత సంవత్సరాలతో పోలిస్తే జిల్లా విద్యా ప్రమాణాలలో స్థిరత్వాన్ని చూపిస్తున్నాయి. అర్హత సాధించిన ఈ విద్యార్థులు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్ల కోసం పోటీపడనున్నారు. సీట్ల లభ్యత ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్ యూ), జెఎన్టియు నరసరావుపేటతో సహా 34 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో 2025–26 విద్యా సంవత్సరం కోసం 32,240 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్లలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్సి), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసిఈ), మెకానికల్, సివిల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి బ్రాంచ్‌లు ఉన్నాయి. సిఎస్సి మరియు ఈసీఈ బ్రాంచ్‌లు విద్యార్థులలో అత్యంత డిమాండ్‌లో ఉన్నాయి, ఎందుకంటే ఈ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కౌన్సెలింగ్ షెడ్యూల్ మరియు ప్రక్రియఆదివారం విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం, జూలై 7 నుంచి 16 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల ఎంపిక జరుగనుంది. సీట్ల కేటాయింపు జూలై 22న ప్రకటించనున్నారు. రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. ఓసీ/బీసీ విద్యార్థులు రూ. 1,200, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ. 600 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఆధార్ కార్డ్, ఈఏపీసెట్ ర్యాంక్ కార్డ్, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధృవీకరణ పత్రం వంటివి సిద్ధంగా ఉంచుకోవాలి. సీట్లు ఎక్కువ పోటీ తక్కువ జిల్లాలో 23,536 మంది అర్హత సాధించిన విద్యార్థులతో పోలిస్తే 32,240 సీట్లు ఉండటం వల్ల సీటు దక్కే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అయితే టాప్ ర్యాంకర్లు ఐఐటీలు, ఎన్ఐటి లు, ఐఐఐటీలు వంటి జాతీయ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం వల్ల రాష్ట్ర స్థాయి కళాశాలల్లో పోటీ కొంత తగ్గవచ్చు. అయినప్పటికీ ఏఎన్ యు, జేఎన్టీయూ నరసరావుపేట, ఇతర ప్రముఖ ప్రైవేట్ కళాశాలల్లో సిఎస్ఈ, ఈసీఈ బ్రాంచ్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత సంవత్సరం డేటా ప్రకారం, గుంటూరులోని టాప్ కళాశాలల్లో సిఎస్ఈ సీట్ల కోసం 10,000వ ర్యాంక్ లోపు ఉండాల్సి ఉంటుంది. విద్యార్థుల ప్రతిభ ఈఏపీసెట్ 2025లో గుంటూరు జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఉదాహరణకు నాళ్ల శాన్వీ సాయి వీర (67వ ర్యాంక్), కల్లూరి శ్రీ రాఘవ (46వ ర్యాంక్) జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కూడా మంచి ర్యాంకులతో ఐఐటీ లలో సీట్లు లక్ష్యంగా చేసుకున్నారు. ఇది జిల్లాలోని కోచింగ్ సెంటర్లు, పాఠశాలల నాణ్యతను సూచిస్తుంది. సవాళ్లు మరియు సలహాలు విద్యార్థులు తమ ర్యాంక్, ఆసక్తి, కళాశాలల సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ రికార్డ్‌ను పరిగణనలోకి తీసుకొని ఆప్షన్లు ఎంచుకోవాలి. ఆధార్, ర్యాంక్ కార్డ్, మార్కుల మెమో వంటి పత్రాలను ముందుగా సిద్ధం చేసుకోవాలి. ఓటిపిలను ఇతరులతో పంచుకోవద్దని అధికారులు హెచ్చరించారు. కళాశాలల ఫ్యాకల్టీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్లేస్‌మెంట్ రికార్డ్‌ను తనిఖీ చేయాల్సి ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇంజినీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియ విద్యార్థులకు గొప్ప అవకాశంగా నిలిచింది. సీట్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ప్రముఖ విశ్వవిద్యాలయాల ఉనికి, మరియు విద్యార్థుల ప్రతిభ కలిసి ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆసక్తికరంగా మార్చాయి.